# క్రైస్తవ్యము పాశ్చాత్యుని మతము కాదు

## ( Christianity is not Western Religion )

క్రైస్తవ్యము పాశ్చాత్యుని మతమని ఎవరంటారో వారు వాస్తవములను సరిగా ఎరిగినవారు కారు.

క్రైస్తవ్యము పశ్చిమాన కాదు, తూర్పుననే ప్రారంభమాయెను. క్రీస్తు ఆసియాలోనే జన్మించి, జీవించి, మరణించి, తిరిగిలేచెను. ఆయన మృతులలో నుండి లేచెను. ఆయన దేవుని యొద్దకు ఆసియా నుండే ఆరోహణమాయెను. ఆయన పశ్చిమ ప్రాంతములో ఎన్నడును పర్యటించ లేదు. క్రీస్తు సంఘము ఆసియాలోనే ఆరంభమై, ప్రపంచమంతా వ్యాపించెను.

క్రైస్తవ్యము దృక్పథములో విశ్వ జనికమైనది. అది తూర్పున ప్రారంభమై అన్ని కాలములలో సర్వ దేశములందలి సర్వమానవుల నిమిత్తమైన దేవుని స్వంత మతము. క్రీస్తు బోధ ఒక దేశమునకే పరిమితము కాదు. దాని రక్షణ సందేశము, నిత్య జీవము అందరకు అవసరము. దాని గొప్ప జీవిత సూత్రములు సర్వదేశము లందలి ఎల్లరకు ఎటువంటి రాజకీయ పాలన క్రింద ఉన్న వారికైనను అనుగుణ్యమైనవే. నిజక్రైస్తవ్యము, క్రీస్తుచే బోధింపబడినందున, తూర్పున గాని, పశ్చిమాన గాని ఉన్న దేశములను, మానవులను ఉద్ధరించును. బైబిలును చదువుము. నిజ క్రైస్తవ్యమును తెలిసికొనుము.

### దేవుని యొక్క ఉనికి

భూమి ఉన్నది. మనము జీవించు చున్నాము. విశ్వము ఉన్నది. అయితే అదెక్కడ నుండి ఉద్భవించినది? “శూన్యము నుండి ఏమియు ఉద్భవింపజాలదు”. గనుక తార్కికరీత్యా స్వయం సంభూతమైనది, శాశ్వతమైనది ఏదో ఉండి యుండాలి.

పదార్ధము కంటె ఆత్మ మిన్న యని అందరు అంగీకరింతురు. కాబట్టి నిర్జీవమైన తెలివిలేని పదార్ధము జీవమును, తెలివిని క్రమమును



ఉద్భవింపజేసెనని నమ్ముట కంటె, జీవమును జ్ఞానమునై యున్న దేవుడు విశ్వమునందలి ఆశ్చర్యకరమైన సమస్త సౌందర్యమును, శక్తిని, రూపమును కలుగజేసెనని నమ్ముటయే మిక్కిలి భావ్యము.

### ప్రేలుడు క్రమమును రూపమును ఉత్పత్తి చేయునా?

అతీతమైన కాలములో ఒక బ్రహ్మాండమైన ప్రేలుడు అంతరిక్ష మందు సంభవించుట వలన నేడు మనము చూచుచున్న ఈ విశ్వము ఉద్భవించెనని కొందరు చెప్పుదురు. అది యుక్తమా? ప్రేలుడు వలననైన పెక్కు-పర్యవసానములను నేను చూచాను. ఆ ఫలితములెన్నడు సౌందర్యము, క్రమము, రూపము కల్గి లేవు! “మిక్కిలి పెద్దదైన ఒక గడియారములో ప్రేలుడు తటస్థించెను. తత్ఫలితముగా ఈ అందమైన, నికరమైన 1000 గడియారములు ఉత్పత్తి ఆయెను” అని దుకాణములో గడియారము అమ్ముచున్న వాడు చెప్పాడు అనుకొందాం. నీవు దానిని నమ్ముదువా? విశ్వము యొక్క వింతలతో సరిపోల్చుటకు ఆ వేయి చక్కని గడియారముల ఉదంతము తగినది కాదు. కీర్తనలు 19:1-3 యిట్లు చెప్పుచున్నది. “ఆకాశములు దేవుని మహిమను వివరించు చున్నవి. అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచుర పరచుచున్నది...” ఔను, నింగిలో ప్రకాశించుచున్న నక్షత్రములను, గ్రహములను గాంచినప్పుడు మనము వాటిని చేసి నిర్వహించుచున్న దేవుని పూజింపవలెను.

### దేవుడు భూమిని నివాసస్థలముగా చేసెను (యెషయా 45:18)

1. చంద్రుడు రాత్రియందు వెలిగిచ్చుటకు చేయబడెను. నివాస స్థలముగా చేయబడలేదు. (ఆది 1:16-18). వ్యోమగాములు యిది సత్యమని గ్రహించిరి.

2. సూర్యునికి భూమి 93 మిలియను మైళ్ళు దూరమున ఉంచబడెను. నరుడు ఘనీభవించి పోకుండను, దహింపబడకుండను ఉండుటకు అది సరియైన దూరము.

3. భూగోళము యొక్క బరువు 6,570

క్వింటిలియను టన్నులు. భూమి దానిచుట్టు అది, దాని అక్షము పై ఖచ్చితముగా 24 గంటలలో చలించును. అది దాని అక్షము పై చుట్టు తిరుగుటకు నెలరోజులు పట్టినట్లయితే, మనము ఒక పగటిలో భస్మమై రాత్రియందు గడ్డకట్టుకు పోవుదుము. దానిని రూపించినవాడు సరిగానే చేసెను.

4. సముద్రము యొక్క పాటు పోటులకు హేతువైన చంద్రగ్రహము భూగోళమునకు 2,40,000 మైళ్ళ దూరములో ఉన్నది. ఆ దూరము 24,000 మైళ్ళే ఉంటే భూమి అంతయు దినమునకు రెండు పర్యాయములు జలమయమగును. దానిని సంకల్పించిన వారు సరిగానే రూపించిరి.

5. ఉపరితల వాతావరణ మందున్న "వాన్ ఎలెన్ రేడియేషన్ బెల్ట్" హానికరమైన సూర్యకిరణములను వడియ గట్టును.

6. భూమి దాని వార్షిక కక్ష్యలో సూర్యుని చుట్టు పరిభ్రమించుటకు 365 దినముల, 5 గంటల, 48 నిమిషముల 45. 51 సెకన్లు పట్టును.

7. వాటిని నిరూపించిన సృష్టికర్తను గూర్చియున్న వేలకొలది ఋజువులలో యివి కొన్నియే. ఈ విశ్వములో లక్షలాది ఋజువు లున్నవి. దేవుడు నరుని చేయుట ఆశ్చర్య కరము. ఆయన మనలను గూర్చి ఆలోచించు చున్నారు. మనము దేవునికే మహిమ చెల్లించుదము (రోమా 1:20).

**బైబిలును గూర్చిన గొప్ప వాస్తవములు.**

1. భూమి మీద ఉన్న యితర పుస్తకముల కంటె అది ఎక్కువ మందిచే చదువబడుచున్నది.

2. అది లిఖింపబడి 2000 సంవత్సరములు పైగా గతించి పోయినను దాని సందేశము నవీన మైనదై, నాగరిక మానవుని సంతృప్తి పరచునదిగా ఉన్నది. అది "జీవము గలది, శక్తివంతమైనది" (హెబ్రీ 4:12).



2. నాస్తికుల రచనలు బైబిలును చెల్లకుండా చేస్తాయని, త్వరలో అది వస్తు ప్రదర్శనశాలలో మాత్రమే కన్పించునని 200 సంవత్సరముల క్రితము నాస్తికులు అన్నారు. నేడైతే వారి రచలను చదువు వారు బహు కొద్దిమంది మాత్రమే. గాని గత పది సంవత్సరముల కాలములో "ప్రపంచమందు అత్యధికముగా అమ్ముడగుచున్న గ్రంథము" బైబిలు ఒక్కటే. ఈ గ్రంథము నేటి మానవునికి సరిపడునది. మత్తయి 24:35. "నా మాటలు ఎన్నడును గతింపవు".

**- చార్లెస్ యఫ్. స్కాట్**

## షేబ దేశపు రాణి

## ( The Queen of Sheba )

బహుజన సమూహములు ఆయన యొద్దకు కూడి రాగా వారి యొక్క తిరుగుబాటు స్వభావముతో కూడిన హృదయస్థితి నెరిగినవాడై ప్రభువైన యేసు ఈ విధముగా చెప్పెను. "దక్షిణ దేశపు రాణి విమర్శ కాలమున ఈ తరము వారితో కూడ లేచి వారి మీద నేరస్థాపన చేయును. ఆమె సొలొమోను జ్ఞానమును వినుటకు భూమ్యంతముల నుండి వచ్చెను. ఇదిగో సొలొమోను కంటె గొప్పవాడిక్కడనున్నాడు" (లూకా 11:31). ఈ షెబదేశపు రాణి ఆ దినములలో యుండిన రాజులందరి లోను చాల ఘనతకెక్కినది. ఆమె సొలొమోను జ్ఞానమును గూర్చియు, అతని ఐశ్వర్యమును గూర్చియు, యెహోవా నామమును గూర్చియు విని గూఢార్థము గల మాటలచే అతనిని శోధించుటకై వచ్చును (1 రాజులు 10: 1-3).

షెబ దేశపు రాణి ఆమె వినిన దానిని గూర్చి చూచి తెలుసుకొనుట కును, ఇశ్రాయేలీయులతో వర్తక వ్యాపారము జరిగించుకొనుటకును వచ్చెనందురు. కాని ప్రభువైన యేసు ఆమె సొలొమోను జ్ఞానమును గూర్చి